

# పరివర్తన (ట్రాన్సిషన్): తదుపరి దశ:

## మా చిన్నారి మూడో సంవత్సరములో ప్రవేశించినప్పుడు ఏమి జరుగుతుంది?

అంగవైకల్యముతో ఉన్న వ్యక్తుల విద్యా చట్టము *(IDEA)* భాగము C క్రింద ముందస్తు చర్యల సేవల నుండి పరివర్తన చెందుటకు ఒక మార్గదర్శి.

వాషింగ్టన్ స్టేట్ డిపార్ట్ మెంట్ ఆఫ్ అర్లీ లర్నింగ్, శిశువుల మరియు చిన్నారుల కొరకు తొలి మద్దతు ప్రోగ్రాముచే నిధులు సమకూర్చబడింది

Washington State Department of
CHILDREN, YOUTH & FAMILIES

## పరివర్తన (ట్రాన్సిషన్) అనగా ఏమిటి?

మీ చిన్నారి మూడో సంవత్సరములో ప్రవేశించినప్పుడు, ముందస్తు చర్యల సేవలు ముగుస్తాయి మరియు కొత్త సేవలు మరియు మద్దతు లభించవచ్చు. ఈ మార్పు యొక్క ప్రక్రియ మీ చిన్నారి మరియు కుటుంబములో జీవితకాలమంతటా ఏర్పడే అనేక పరివర్తనలలో ఒకటిగా ఉంటుంది.

మీ చిన్నారి యొక్క మూడో పుట్టినరోజుకు ఆరు నుండి తొమ్మిది నెలల ముందు, ప్రీ స్కూల్ ప్రత్యేక విద్యా సేవలకు లేదా కావాల్సిన ఇతర సేవలు మరియు మద్దతుల కోసం పరివర్తన కావడానికి ప్రణాళిక చేసుకోవడానికై మీరు మీ ఫ్యామిలీ రిసోర్సెస్ కోఆర్డినేటర్ (FRC) మరియు మీ బృందముతో కలిసి పని చేయడం ప్రారంభిస్తారు. కుటుంబాలు మరియు సేవా ప్రదాతలు ఒక పరివర్తన సమావేశానికి దారితీసే ఒక ప్రయాణములో ఈ ప్రక్రియ గుండా కలిసి నడుస్తారు.

## ఒక పరివర్తన సమావేశము యొక్క ఆవశ్యకత ఏమిటి?

ఒక IFSF సమావేశము సందర్భంగా, పరివర్తన ప్రక్రియ గుండా మీకు సహాయపడుతూ మార్గదర్శనం చేయడం కోసం మీరు మరియు మీ ముందస్తు చర్యల బృందముచే ఒక లిఖితపూర్వక పరిపర్తన ప్రణాళిక రూపొందించబడుతుంది.

మీ చిన్నారి యొక్క మూడో పుట్టినరోజుకు ముందుగా పరివర్తన కోసం అంగవైకల్యముతో ఉన్న వ్యక్తుల విద్యా చట్టము (IDEA) భాగము C కి ఒక లిఖితపూర్వక పరిపర్తన ప్రణాళికను కోరుతుంది.

## మనము పరివర్తన కోసం ప్రణాళికను ఎప్పుడు ప్రారంభిస్తాము?

**మీ చిన్నారి యొక్క మూడో పుట్టినరోజుకు ఆరు నుండి తొమ్మిది నెలల ముందుగా:**

పరివర్తన ప్రణాళిక ప్రారంభమవుతుంది. మీ చిన్నారి యొక్క మూడో సంవత్సరం వయసులో మీ చిన్నారి యొక్క పరివర్తన ప్రణాళికను ప్రారంభించడానికై మీకు మరియు మీ స్కూల్ జిల్లా లేదా ఇతర కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాలకూ మధ్య పరిచయాన్ని మీ FRC సానుకూలపరుస్తారు.

**మీ చిన్నారి యొక్క మూడో పుట్టినరోజుకు కనీసం మూడు నెలల ముందుగా, ఒక పరివర్తన ప్రణాళిక సమావేశము జరుగుతుంది:**

సమావేశము యొక్క భాగంగా మీరు ఒక స్కూల్ జిల్లా ప్రతినిధిని కలుస్తారు. మీ చిన్నారి గనక ప్రీ స్కూల్ ప్రత్యేక విద్యా సేవలకు అర్హత పొందితే నిర్ధారించడానికి ఏమి జరుగుతుందో వారు మీకు వివరిస్తారు.

స్కూల్ జిల్లాచే నిర్ధారించబడిన ప్రకారము ఒకవేళ మీ చిన్నారి గనక ప్రీ స్కూల్ ప్రత్యేక విద్యా సేవలకు అర్హత పొందితే, ఒక వ్యక్తిగతీకృత విద్యా ప్రోగ్రాము (IEP) ద్వారా సేవలు అందించబడతాయి

మీకు గనక ప్రీ స్కూల్ ప్రత్యేక విద్యా సేవలను అందుకోవడం ఇష్టం లేకపోతే, స్కూల్ జిల్లా ప్రతినిధితో ఒక సమావేశము ఏర్పాటు చేయబడదు.

## ఒక పరివర్తన ప్రణాళిక అంటే ఏమిటి?

మీ చిన్నారి మరియు కుటుంబము మూడో సంవత్సరం వయసులో ముందస్తు చర్యల సేవలను అధిగమించి ముందుకు వెళ్ళడానికి మీరు, మీ FRC, మరియు మీ ముందస్తు చర్యల బృందము ఎలా సహాయపడతారో ఒక పరివర్తన ప్రణాళిక గుర్తిస్తుంది. మీ చిన్నారి, స్థానిక స్కూల్ జిల్లా ప్రీ స్కూల్ ప్రత్యేక విద్యా ప్రోగ్రాముకు లేదా ఇతర కమ్యూనిటీ ఆధారిత సేవలకు ప్రవేశించినప్పుడు ఎటువంటి మద్దతులు, చర్యలు మరియు సేవలు అవసరమవుతాయో, లేదా మీ చిన్నారి అర్హత పొందని పక్షములో ఇక ఎటువంటి మద్దతులు మరియు సేవలను వదులుకోవాల్సి ఉంటుందో ఈ ప్రణాళిక వివరిస్తుంది.

## మా చిన్నారి కోసం తదుపరి ఏమిటి?

**మా చిన్నారి యొక్క పరివర్తన ప్రణాళికను రూపొందించుకొనుట:**

మీరు మరియు మీ ముందస్తు చర్యల బృందము కలిసి ఈ ప్రణాళిక రూపొందించడానికి పని చేస్తారు. ఈ బృందములో మీరు, మీ FRC, ఇప్పుడు మీ చిన్నారితో పని చేస్తున్న వ్యక్తులు, మీరు నిమగ్నం కావాలని కోరుకునే ఇతర వ్యక్తులు మరియు భవిష్యత్తులో మీ చిన్నారితో ఉండగల వ్యక్తులు ఉంటారు. మీ చిన్నారి యొక్క పురోగతి మరియు అవసరాలను ఈ బృందము చూసుకుంటుంది. పరివర్తన ప్రణాళిక యొక్క పురోగతిని FRC సమన్వయము చేసుకొంటారు.

**మూడో సంవత్సరములో పరివర్తన తర్వాత మా చిన్నారికి ఎటువంటి సేవలు అందుబాటులో ఉండవచ్చు?**

మీ చిన్నారికి ప్రీ స్కూల్ ప్రత్యేక విద్యా సేవలు అవసరమవుతాయా లేదా అనేదానిపై అది ఆధారపడి ఉంటుంది. మీ చిన్నారి ప్రీ స్కూల్ ప్రత్యేక విద్యా సేవలకు అర్హత పొందారా లేదా అనే విషయాన్ని మీ స్కూల్ జిల్లా నిర్ధారిస్తుంది. మీ చిన్నారి గనక అర్హత పొందినట్లయితే, ఒక కమ్యూనిటీ ప్రోగ్రాము, హెడ్ స్టార్ట్, ముందస్తు బాల్యపు విద్య మరియు సహాయత ప్రోగ్రాము (ECEAP), లేదా ఒక స్కూల్-ఆధారితమైన ప్రీ స్కూల్ ప్రత్యేక విద్యా కార్యక్రమము వంటి ఒక వైవిధ్యమైన సేవా కూర్పు ఐచ్ఛికములు లభించవచ్చు. ఒక వ్యక్తిగతీకృత విద్యా కార్యక్రమము (IEP) ద్వారా ప్రత్యేక విద్య మరియు సంబంధిత సేవలు అందించబడతాయి. పరివర్తన ప్రణాళిక సమావేశాన్ని FRC సమన్వయము చేస్తారు. మీ చిన్నారి యొక్క IEP ని రూపొందించడానికి మీ స్కూల్ జిల్లా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తుంది.

IEP సమావేశానికి మీ FRC ని ఆహ్వానించవలసిందిగా మీరు కోరవచ్చు. IEP సమావేశానికి మద్దతునివ్వడానికై మీరు మీ స్నేహితుణ్ణి, కుటుంబ సభ్యులను లేదా మీకు ఇష్టమైన ఇతర కమ్యూనిటీ సభ్యులను మీతో పాటుగా తీసుకురావచ్చు. మీకు గనక ఒక డివిజన్ ఆఫ్ డెవలప్మెంటల్ డిజేబిలిటీస్ (DDD) కేస్ మేనేజరు లేదా ప్రత్యేక ఆరోగ్య రక్షణ అవసరాలతో ఉన్న బాలల (CSHCN) కోఆర్డినేటరు ఉంటే, వారిని కూడా ఆహ్వానించవచ్చు. మీ చిన్నారి యొక్క మూడో పుట్టినరోజుకు ముందుగానే ఒక IEP సమావేశము జరగాల్సి ఉంటుంది మరియు మీ చిన్నారి యొక్క మూడో పుట్టినరోజు నాటికి ఒక IEP సిద్ధంగా ఉండాల్సి ఉంటుంది. IEP సమావేశాలు వార్షికంగా షెడ్యూలు చేయబడతాయి. అయినప్పటికీ మీరు ఒక IEP సమావేశాన్ని కోరవచ్చు మీ చిన్నారి యొక్క ప్రోగ్రాము గురించి చర్చించాల్సిన అవసరం ఉందని మీరు లేదా మీ స్కూల్ సిబ్బంది భావించిన ఏ సమయములోనైనా.

**మా చిన్నారి గనక ప్రీ స్కూల్ ప్రత్యేక విద్యా సేవలకు అర్హత పొందని పక్షములో ఏమి జరుగుతుంది?**

మా చిన్నారి గనక ప్రీ స్కూల్ ప్రత్యేక విద్యా సేవలకు అర్హత పొందని పక్షములో, మీ చిన్నారికి లభించగల హెడ్ స్టార్ట్, ECEAP), లేదా ఇతర కమ్యూనిటీ కార్యక్రమాల వంటి ఇతర సాధ్యత గల ఐచ్ఛికాలను గుర్తించడానికి మీ FRC మీతో కలిసి పని చేస్తారు.

## పరివర్తన ప్రక్రియలో మీ పాత్ర ఏమిటి?

**ఒక సజావైన పరివర్తన చేయడానికి మీ చిన్నారి మరియు మీ కుటుంబానికి మీరు ఎలా సహాయపడవచ్చో కొన్ని చిట్కాలు:**

- మీ చిన్నారికి ఏమి కావాలని కోరుకుంటున్నారో మాట్లాడుతూ సమావేశాల్లో పాల్గొనండి.
- సమావేశాల్లో జరిగినవాటిని వ్రాసుకోండి.
- వనరులు మరియు సేవలను శోధన చేయండి.
- మీ చిన్నారి యొక్క చర్యలు మరియు ఆసక్తుల గురించి ఒక నోట్ బుక్ ఉంచండి. మీ చిన్నారి యొక్క జన్మ ధృవీకరణ పత్రము, టీకాల రికార్డు, మెడికల్ రిపోర్టులు, ఫోటోగ్రాఫులు, మదింపులు, విశ్లేషణలు, మరియు గడచిన IFSP లను అందులో చేర్చండి. మీ చిన్నారి యొక్క ఛాయాచిత్రాలు వ్యక్తిగతీకృత వాస్తవాలు మరియు సమాచారానికి సహాయపడతాయి.
- మీ చిన్నారి కొరకు న్యాయ సలహా అందించడానికి ఏది సహాయకరము కావచ్చు? అతని/ఆమె యొక్క అవసరాలు మీకే బాగా తెలుసు. మీ చిన్నారి గురించి మీరు ఏమి ఆశిస్తున్నారో తెలుసుకొని, మీ చిన్నారికి ఆ సేవలను పొందడానికై మీ స్కూల్ జిల్లా మరియు IEP బృందముతో కలిసి పని చేయండి.

## పరివర్తన తర్వాత నా తదుపరి చర్యలు ఏమిటి?

మీ జిల్లాలో ఒక కుటుంబ మద్దతు గ్రూపు, స్థానిక పేరెంట్ టీచర్ స్టూడెంట్ అసోసియేషన్ (PTSA) లేదా ప్రత్యేక విద్యా పేరెంట్ సలహా మండలి (SEPAC) ఉన్నాయేమో అడగండి. మీకు ఏవైనా ఆందోళనలు ఉంటే సహాయము చేయడానికై, మీ జిల్లాకు ఒక ఫ్యామిలీ సర్వీసెస్ వర్కర్, సోషల్ వర్కర్, లేదా స్కూల్ మానసిక శాస్త్రవేత్త గానీ ఉన్నారేమో అడగండి. మీ కుటుంబము పరివర్తన ప్రక్రియ గుండా ముందుకు వెళుతోంది కాబట్టి, మీరు ఒక పేరెంట్ గా, మీకు మీరుగా మరియు మీ చిన్నారికి మద్దతుకై ప్రయోజనం కల్పించుకోవచ్చునని జ్ఞాపకం ఉంచుకోండి.

## మనం తెలుసుకోవాల్సిన ఇతర సమాచారము ఏమిటి?

ఒకవేళ మీ చిన్నారి ప్రస్తుతం DDD నుండి సేవలకు అర్హతను పొంది ఉంటే, మీ చిన్నారి నాలుగో ఏట ప్రవేశించడానికి ముందుగా అట్టి అర్హత పునఃనిర్ధారణ చేయబడవలసి ఉంటుంది ఈ పరివర్తన ప్రక్రియ సందర్భంగా ముందస్తు చర్యల విశ్లేషణలు, పరివర్తన సమాచారము మరియు స్కూల్ జిల్లా మదింపు నివేదికలను DDD తో పంచుకోవడం మీకు చాలా ముఖ్యము. **DDD కి ఈ సమాచారమును విడుదల చేయడానికి మీ సమ్మతిని పరివర్తన ప్రణాళిక సమావేశములో స్కూల్ జిల్లా నుండి పొందవచ్చు.** మీ చిన్నారి యొక్క కొనసాగే అర్హత గురించిన సమాచారము అందని పక్షములో, నాలుగేళ్ళ వయసులో మీ చిన్నారి DDD సేవల నుండి తప్పించబడతారు.

# మరింత సహాయము లేదా మరింత సమాచారము కోసం నేను ఎక్కడికి వెళ్ళాలి?



పిల్లలు, యువకులు మరియు కుటుంబాల డిపార్ట్‌మెంట్ యొక్క శిశువులు మరియు చిన్నపిల్లల కొరకు ముందస్తు మద్దతు (ESIT) ప్రోగ్రామ్, IDEA భాగము C ముందస్తు చర్యల సేవల యొక్క రాష్ట్రవారీ వ్యవస్థను నిర్దేశిస్తుంది.
(360) 725-3500
**www.dcyf.wa.gov**

తదుపరి సమాచారము మరియు ఒక ఫ్యామిలీ రిసోర్సెస్ కోఆర్డినేటర్ (FRC) వద్దకు వెళ్ళుటకై సంప్రదించండి: మీ స్థానిక ప్రదేశములో ఒక FRC యొక్క పేరు కోసం హెల్ప్ మి గ్రో వాషింగ్టన్
1-800-322-2588

చిన్నపిల్లల కేంద్రముగా వాషింగ్టన్ స్టేట్ ఫాదర్స్ నెట్వర్క్. ప్రత్యేక అవసరాలు ఉండే పిల్లలను కలిగియున్న మనుషులు మరియు వారి కుటుంబాలకు న్యాయసలహా ఇస్తుంది మరియు మద్దతును ఇస్తుంది.
(425) 653-4286
**www.fathersnetwork.org**

PAVE అనేది, అంగవైకల్యముతో ఉన్న పిల్లలను కలిగియున్న కుటుంబాలకు ఆ పిల్లలు యవ్వనములోనికి ప్రవేశించే వరకూ సహాయతను అందించే రాష్ట్రవ్యాప్త పేరెంట్ శిక్షణ మరియు సమాచార కేంద్రము.
1-800-572-7368 (800-5 PARENT)
**www.wapave.org**

వాషింగ్టన్ స్టేట్ పేరెంట్ టు పేరెంట్ అనేది, అంగవైకల్యముతో ఉన్న లేదా అభివృద్ధి ఆలస్యాలు ఉన్న పిల్లల తల్లిదండ్రులకు భావోద్వేగ మద్దతును మరియు సమాచారమును అందించే ఒక రాష్ట్రవ్యాప్త పేరెంట్ నెట్ వర్క్.
1-800-821-5927
**www.arcwa.org/parent-to-parent**

వాషింగ్టన్ స్టేట్ యొక్క చాపము, అభివృద్ధి వైకల్యాలతో ఉన్న వ్యక్తులు మరియు వారి కుటుంబాలకు విద్య, ఆరోగ్యము, స్వయం-సుస్థిరత్వము, స్వీయ-న్యాయసలహా, చేకూర్పు, మరియు ఐచ్ఛికాలను ప్రోత్సహిస్తుంది.
1-888-754-8798
**www.arcwa.org**

ప్రజా సూచన యొక్క సూపరింటెండెంట్ వారి కార్యాలయము, ప్రత్యేక విద్య మరియు సంబంధిత సేవలను అందుకునే పిల్లల కుటుంబాలకు సహాయకారకమైన వెబ్సైటును కలిగియుంది:
**www.K12.wa.us/SpecialEd/Families/default.aspx**


**The Washington State Department of Children, Youth & Families Early Support for Infants and Toddlers**

PO Box 40970
Olympia WA 98504-0970
ఫ్యాక్స్: (360) 725-4925
వాయిస్: (360) 725-3500
**www.dcyf.wa.gov/services/child-development-supports/esit**



*అన్ని ప్రోగ్రాములు మరియు కార్యక్రమాలలో వివక్ష అనునది నిషేధించబడింది. జాతి, వర్ణము, మతము, సమూహము, జాతీయ జననము, లింగము, వయస్సు లేదా అంగవైకల్యము ప్రాతిపదికన ఏ ఒక్కరూ వేరుగా చూడబడకూడదు.*

*మీరు ఒక ప్రత్యామ్నాయ ఫార్మేట్ లేదా భాషలో ఈ డాక్యుమెంట్ యొక్క కాపీలు కావాలనుకుంటే, దయచేసి DCYF కన్సిట్యుయెంట్ రిలేషన్స్ (1-800-723-4831 | 360-902-8060, **ConstRelations@dcyf.wa.gov**)ని సంప్రదించండి.*



DCYF PUBLICATION FS_0004 TE | DEL 11-013 TE (01-2020)